

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 25, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# దసరా కిక్కు... లేనట్టేనా......?

- పండగకు ముక్క, సుక్క అమ్మకాలు బంద్
- గాంధీ జయంతి నాడే దసరా
- మద్యం, మాంసం విక్రయాలకు అనుమతి లేదు
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడే అవకాశం





**నల్గొండ జిల్లా బ్యూరో**

తెలంగాణలో వివిధ శుభకార్యాలు, పండగలు ఫంక్షన్లు ఏదైనా మాంసం, మద్యం లేనిదే కిక్కు ఉండదు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఇది ఓ అనావాయితీగా వస్తుంది. ఇక దసరాకు అంటే కిక్కే కిక్కు జోష్ ఉంటుంది. అయితే అదే రోజు చుక్కా ముక్క ఉండాల్సిందే. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా మద్యం మాంసం వినియోగం ఉంటుంది. కుటుంబ సభ్యులంతా మద్యం మత్తును బాగా ఎంజాయ్ చేస్తుంటారు. మద్యంతో పాటు మటన్, చికెన్, ఫిష్ ఉండాల్సిందే. ఈసారి మాత్రం దసరాకు ముక్క చుక్కపై ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అక్టోబర్ 2న గాంధీ జయంతి కావడం అదే రోజు నాడే దసరా పండుగ కూడా రావడంతో మద్యం, మాంసం పిక్రాయలపై ఆసక్తికర చర్చ నడుస్తుంది. సాధారణంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి నాడు మద్యం, మాంసం దుకాణాలు మూసివేయడం ప్రభుత్వ సెలవు కావడం విశేషం. ప్రభుత్వం గాంధీ జయంతి రోజు ఎట్టి పరిస్థితుల్లో మద్యం, మాంసం దుకాణాలను తీయకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అయితే తెలుగు ప్రజల్లో అతి పెద్ద పండుగ అయిన దసరా రోజున మద్యం, మాంసం లేనిది ఎలా అని ప్రజలు తర్జనభర్జన పడుతున్నారు. ప్రతి సంవత్సరం దసరా పండగ రోజు మటన్, చికెన్ షాపుల్లో గిరాకీ బాగా ఉండేది కానీ ఈ దసరా మాత్రం అక్టోబర్ 2న రావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడే అవకాశాలు లేకపోలేదు. దసరా పండుగకు మాంసం, మద్యం విక్రయాలు లేకపోతే ఆర్థికంగా నష్టపోతామని వ్యాపారులు సంబంధిత అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. దసరా రోజు మాంసం విక్రయాల అమ్మకాల పై అనుమతులు లేనిది మాంసం విక్రయాలు జరపలేమని అందుకు అధికారులు అనుమతి ఇవ్వాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దసరా పండుగ గాంధీ జయంతి ఒకేసారి రావడంతో వైన్స్, బార్ షాపు లు ప్రభుత్వ ఆదేశాల మేరకు బంద్ ఉంటాయి. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఇతర షాపుల్లో మద్యం విక్రయాలు జరిపినట్లైతే

మిగతా 3లో



బతుకమ్మ పండుగ అంటే...

## ఆడబిడ్డల పండగ...

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

బతుకమ్మ పండుగ అంటే ఆడబిడ్డ పండుగ అని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ ఉత్సవాలలో ఆమె పాల్గొన్నారు. అంతేకాక బతుకమ్మలకు పూజ చేసి ఆడి, పాడారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఉత్సవాలలో భాగంగా ఆయా జిల్లాలలోని పర్యాటక ప్రాంతాలలో ఒక రోజు బతుకమ్మను ప్రత్యేకంగా నిర్వహించే విధంగా ఆదేశాలు జారీ చేసిందని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మంగళవారం నాగార్జునసాగర్ దగ్గర ఉన్న బుద్ధవనంలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అలాగే నల్గొండ జిల్లాలోని నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 21 నుండి 30 వరకు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని, బుధవారం ఐసిడిఎస్, వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన, హ్యాండ్లూమ్స్, తదితర శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. బతుకమ్మ అంటే పూల పండుగ మాత్రమే కాదని, ఆడబిడ్డ పండుగ అని, ఈ వారం రోజుల పాటు ప్రతి ఇంట్లోని ఆడపిల్లను లక్ష్మిగా పూజించాలని అన్నారు. అంతేకాక బతుకమ్మ పండుగ వెనుక సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు, శాస్త్రీయ కోణం దాగి ఉందని, బతుకమ్మ పండుగలో వాడే పసుపు, కుంకుమ, అలాగే బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, కోనేళ్లను శుభ్రపరచడం వెనక ఆరోగ్య రహస్యం దాగి ఉందని తెలిపారు. జిల్లా ప్రజలందరూ బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు. నల్గొండ ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సాధ్యమైనంత త్వరగా

## పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

### జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్






వివరాలు 3లో

## విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదు

- ఆలేరు సీఐ యాలాద్రి

వివరాలు 8లో

## యువత, విద్యార్థులు సైబర్ మోసాల నిర్మూలనలో అంబాసిడర్ లాగా ఉండాలి

- బి.నరసింహ, ఎస్పి





నల్గొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పోలీస్ ప్రజా భరోసా, యువత భవిష్యత్తు, ఉన్నత లక్ష్యాలను, నిరంతర సాధన, డ్రగ్స్ గంజాయి నిర్మూలన, సైబర్ మోసాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా శ్రీ వేంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు పట్టణ పోలీసు, షి టీమ్స్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పి నరసింహ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని నిరంతర సాధన చేయాలని ఎంచుకున్న లక్ష్యానికి అనుగుణంగా పద్ధతులు మెటీరియల్స్‌ను ఎంచుకోవాలని ఎస్పీ తెలిపారు. రైతు విత్తనం నాటితే సమాజానికి ఏ విధంగా

మిగతా 3లో

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో అనారోగ్యంతో మరణించిన మొగిలిపాక నర్సింహా, ఎండి చాంద్ కుటుంబ సభ్యులకు తన తల్లిదండ్రులు కీర్తిశేషులు పైళ్ల సత్యనారాయణ రెడ్డి-రమణమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోడలు పైళ్ల వెంకట్ రెడ్డి-శాలిని దంపతులు ఏర్పాటు చేసిన పైళ్ల రమణమ్మ సత్యనారాయణ రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఒక్కొక్కరికి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, పాల సంఘం మాజీ చైర్మన్ తుమ్మల సత్యనారాయణ రెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, మంచోజు పరిపూర్ణ చారి, ఈతాప మల్లేశం, పోలేపల్లి నర్సింహా, మొగిలిపాక ఎల్ల స్వామి, లింగాల నర్సింహా, మొగిలిపాక నరేష్, ఎండి జహంగీర్, ఎండి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన ఎర్ర



కమలమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి మృతురాలి కుమారుడు ఎర్ర గుట్టకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహా యాదవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, శ్రీ మత్స్యగిరి గుట్ట ధర్మకర్త కొడితాల కర్ణాకర్, దామెర అంజయ్య, బుర్ర మల్లేష్, కొప్పుల బాలరాజు, జినుకల మల్లయ్య, లోతుకుంట రాములు, నల్ల రాములు, వెలిమినేటి పెంటయ్య, రెబ్బాస్ నరేష్, జినుకల నారాయణ, నల్ల రామచందర్, కొప్పుల దాసు, ఎండి దస్తగిరి, శివరాత్రి యాదయ్య, బత్తిని నరసింహ, బైకానీ బిక్షం, బద్దం భీమార్జున్ రెడ్డి, జినుకల నరసింహ, ఎర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణం మీదుగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేయవద్దు

రామన్నపేట, మేజర్‌న్యూస్ః పట్టణం నుండి అరూరు వరకు ఏర్పాటు చేయబోతున్న ప్రతిపాదిత 33 కెవి విద్యుత్ లైన్ స్థానిక సుభాష్ విగ్రహం నుండి పట్టణం మీదుగా ఏర్పాటు చేయవద్దని గతంలో ఉన్న ప్రతిపాదన సబ్‌స్టేషన్ నుండి సింగిల్‌విండో కార్యాలయం వెనుకభాగం నుండి నిర్నెంల రోడ్డు వరకు ఏర్పాటు చేయాలని వర్తక వ్యాపార సంఘం తరపున బిజెపి నాయకులు విద్యుత్‌శాఖ ఏడిఈ, గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కన్నెకంటి వెంకటేశ్వరచారి, వహీద్,వర్తక సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



# మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ

## బండారు రమేష్, సిపిఎం రాష్ట్ర నాయకులు




వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బుధవారం శివ సాయి ఫంక్షన్ హాల్‌లో సిపిఎం మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. ఈ సమావేశాలకు సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పాల్గొని ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు. మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ సమస్యపై ఈనెల 27న కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు, రైతులు, సిపిఎం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ క్లాసులకు ప్రిన్సిపాల్‌గా కవిడే సురేష్ వ్యవహరించగా, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గణపతి రెడ్డి, పివిఎస్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు, గాజుల ఆంజనేయులు, కల్యూరి రామచంద్రర్, మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య, కల్యూరి ముత్యాలు, దుబ్బ లింగం, బూడిద మనమ్మ, భీమనబోయిన జంగయ్య, బుగ్గ చంద్రమౌళి, నాయకులు గర్దాసు నరసింహ, పల్సం స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, దొడ్డి బిక్షపతి, రేకల లక్ష్మీనారాయణ, సిర్పంగి శ్రీరాములు, కొండూరు సత్తయ్య, బొడ్డుపల్లి బిక్షపతి, శీలం ఇందిర, రాధారపు మల్లేశం, భూమి బాల శంకర్, ఉండాటి పాపయ్య, దేశపాక రవి, రుద్రపల్లి రామలింగం, ఏనుగుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్

## ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల ఆశోక్

మునుగోడు, మేజర్‌న్యూస్ : నిరుపేద కుటుంబాలకు ఇఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందనీ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగుదిండ్ల ఆశోక్ అన్నారు. మండల పరిధిలోని ఉకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి ప్రమాదవశాత్తు చనిపోయాడని తెలుసుకొని కుటుంబ సభ్యులను మంగళవారం రాత్రి పరామర్శించినారు. అనంతరం ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులకు రూ.10,000/- రూపాయలు ఆర్థిక సాయం క్వింటాల్ బియ్యం అందజేశారు. అలాగే మునుగోడులో ఇటీవల మృతి చెందిన మెట్టు మారమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఫౌండేషన్ తరుపున 50 కిలోల బియ్యంను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఎక్కడ పేదవానికి ఇబ్బంది జరిగిన అక్కడ ఈఎల్‌వి భాస్కర్ ఫౌండేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎల్‌వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, పుల్కరం సైదులు, దుబ్బ అనిల్, ఏర్పుల స్వామి, బాలకృష్ణ, నాతి లింగస్వామి, అభి తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ అనుకూలిస్తే జడ్పిటిసి అభ్యర్థిగా బరిలోకి


## - వేమూరి సత్యనారాయణ



మునగాల, మేజర్‌న్యూస్ : త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అనుకూలిస్తే మునగాల మండల జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ. తన అభిప్రాయాన్ని మీడియాతో బుధవారం పంచుకున్నారు. గత 15 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించానని అలాగే క్రీడ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతుగా కృషి చేశానని తమ గ్రామంలో జరిగే కోదండరామస్వామి కళ్యాణము సందర్భంగా గత 15 ఏళ్లుగా పేదలకు ఉచిత వస్త్రదానం కార్యక్రమం నిర్వహిస్తూ వివిధ గ్రామాలలో ఉన్న పేదలకు వృద్ధులకు వికలాంగులకు. దాతల సహకారంతో ఉచితంగా పంపిణీ చేశామని గతంలో 200 రూపాయల పెన్షన్లు అర్హులైన వారికి ప్రతినెల 200 రూపాయల చొప్పున మూడు సంవత్సరాల పాటు అందించామని అదేవిధంగా మండల పరిధిలోని వివిధ దేవాలయాల కళ్యాణం సందర్భంగా ఆయా పరిధిలో ఉన్న పేదలకు ఉచిత వస్త్రధారణ కార్యక్రమం నిర్వహించామని గతంలో ఉమ్మడి ఆకుపాముల గ్రామపంచాయతీ వార్డు సభ్యుడిగా ఉండి ఉమ్మడి గ్రామపంచాయతీలో అభివృద్ధికి తన వంతు కృషి చేశానని వార్డు మెంబర్ల ఫోరం మండలఅధ్యక్షుడిగా తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేశానని. అలాగే గ్రామాలలో ఉన్న సమస్యలపై నిత్యం పోరాటం చేస్తూ అన్యాక్రాంతమైన దేవాలయం భూములు ఆక్రమణకు గురైన ఇతరత్రా భూములు కాపాడడానికి ఎన్నో రకాల వినుత కార్యక్రమాలు చేపట్టినట్లు అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించడంలో ప్రత్యేక కృషి చేసినట్లు ఇలా గ్రామ మండల నియోజకవర్గస్థాయి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ గ్రామ అధికారుల మొదలుకొని గ్రామపంచాయతీ ప్రజాప్రతినిది నుంచి మొదలుకొని రాష్ట్రస్థాయి అధికారుల నేతల వరకు. సమస్యలను తీసుకువెళ్లడం. కరోనా లాంటి విపత్కర సమయాల్లో. బాధితులకు అండగా నిలవడం. కవులను కళాకారులను రచయితలను రైతులను విద్యార్థినీ విద్యార్థులను గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ రకాలుగా క్షేత్రస్థాయిలో పనిచేసేవారిని సన్మానించడం అనాథలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు ఆపన్న హస్తం అందించడం నేషనల్ హైవే 65 పై జరిగే ప్రమాదాలను. అరికట్టడానికి ప్రభుత్వాలు అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత మద్యానికి మత్తుకు బానిసలు కాకుండా మోటివేషన్ చేయడం పిల్లలు కన్న తల్లిదండ్రులను వృద్ధాప్యంలో కంటికి రెప్పలా కాపాడే లాగా చైతన్యం చేయడం. ఇలా సమాజ హితం కోసం సనాతన ధర్మం కోసం నిత్యం పరితపించే. సామాన్య సామాజిక కార్యకర్తగా రాజకీయాలకు పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ఒక సారి జడ్పిటిసి గాఅవకాశం ఇస్తే మండలంలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రజల తరఫున పోరాడే వ్యక్తిగా ప్రశ్నించే గొంతుగా మీకు అన్నివేళలా అండగా ఉంటానని కావున. ఒకసారి మండల ప్రజలను కోరుకుంటున్నట్లు సత్యనారాయణ తెలిపారు.

# గెల్లి అప్పారావుఅరుణ సంతాప సభలో పాల్గొన్న నాయకులు

హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్ః పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గెల్లి రవి తండ్రి అయిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గెల్లి అప్పారావుఅరుణలు ఇటీవల మరణించ డం జరిగింది.కాగా బుధవారం గడ్డిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సంతాప సభలో టిపిసిసి జాయింట్ సెక్రటరీ ఎం.డి అజీజ్‌పాషా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డిలు పాల్గొని ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు నెట్టె సత్యనారాయణ, కుక్కడపు బాలకృష్ణ, అంబటి శ్రీనివాసరెడ్డి, గోపాలకృష్ణ, యడ్ల విజయ్, సతీష్, బెల్లంకొండ వెంకటనారాయణ,వంకాయల నరసింహారావు పాల్గొన్నారు.



### హాలియా మున్సిపాలిటీలో

# వార్డ్ ఆఫీసర్లకు ఘన వీడ్కోలు, సన్మానం

### మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి




హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లుగా విధులు నిర్వహించిన తొమ్మిది మంది అధికారులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటీవల రెవెన్యూ శాఖలో జీపివోలుగా బదిలీ అయ్యి, 06-09-2025 నాటికి తమ కొత్త విధుల కోసం రిలీవ్ అయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ ఆఫీసర్లు తమ మున్సిపాలిటీలో సేవా కాలం గురించి అనుభవాలను పంచుకున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం.రామదుర్గారెడ్డి ప్రసంగిస్తూ, వార్డ్ ఆఫీసర్లుగా హాలియా మున్సిపాలిటీలో చూపిన కృషి, నిబద్ధతను ప్రశంసించారు. అలాగే, రెవెన్యూ శాఖలో కొత్త పదవిలో కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహించి, మరింత ఉన్నత స్థానాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, సీనియర్ అసిస్టెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివరిగా రిలీవ్ అయిన వార్డ్ ఆఫీసర్లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు.

### రాజు గట్టు పల్లే ప్రకృతి

# గేటును ధ్వంసం చేసి దొంగిలించిన దుండగులు





దామరచర్ల, మేజర్‌న్యూస్ : పల్లె ప్రకృతి వనంలోనే మొక్కలను కాపాడి ప్రభుత్వం తక్షణమే మరమ్మతులు చేయించలని సూచన. రాజు గట్టు గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో కాపలా ఉన్న గేటును కొందరు దుండగులు యాక్సిల్ బ్లేడుతో కట్ చేసి దొంగిలించి ఎత్తుకెళ్లిన వినూతన ఘటన ఇక్కడ చోటుచేసుకుంది. గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి ప్రకృతి కాపాడాలని ఉద్దేశంతో ప్రకృతి వనాలని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ దామరచర్ల మండలం రాజగట్టు గ్రామపంచాయతీలోనే పల్లె ప్రకృతి వనం ధ్వంసం చేయటం గ్రామంలో చర్చనిఅంశంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోనే పల్లె ప్రకృతి వనమును గ్రామ అధికారులు గత కొన్ని నెలల నుండి పట్టించుకోవడంలేదని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనుండి అయినా గ్రామంలోనే ప్రజల ఆస్తిని ప్రజల అందరి బాధ్యతగా కాపాడుకోవాలని అది అందరిపై ఉందని గ్రామ పెద్దలు తెలిపారు. ఇట్టి గేటును దొంగిలించిన దుండగులపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకొని పల్లె ప్రకృతి వనంలోనే మొక్కలను కాపాడాలని పలువురు గ్రామస్థాయి నాయకులు తెలియజేశారు.

# సాధ్యమైనంత త్వరగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలి

***నల్గొండ జిల్లా బ్యూరో***

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో బుధవారం నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారు లను జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారదర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు3 ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి సి.సి.టి.యన్.ఎస్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, డి.సి.ఆర్.బి డీఎస్పీ రవి కుమార్, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీ నారాయణ, సి.ఐలు యస్.ఐలు పాల్గొన్నారు.

# యువత, విద్యార్థులు సైబర్ మోసాల నిర్మూలనలో అంబాసిడర్ లాగా ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉపయోగపడుతుందో అదే విధంగా మీ తల్లిదండ్రులను మిమ్మల్ని భూమిమీదకు తీసుకువచ్చారు. మీరు సమాజానికి మంచి ఫలాలను ఇచ్చే వృక్షం లాగా ఎదగాలని అన్నారు. మంచి సమాజం పోలీసు లక్ష్యం, పోలీసులతో యువత, విద్యార్థులు భాగస్వామ్యమై సమాజంలో నెలకొన్న రుగ్మతలు, నేరాలను, సైబర్ మోసాలు, గంజాయి వినియోగం నిర్మూలించడంపై కృషి చేయాలి, అబాసిడర్స్ లాగా పని చేయాలని ప్రజలను చైతన్య పరచలాని కోరారు. క్రమశిక్షణ పట్టుదలతో నిరంతర సాధన చేస్తే విజయాలు సాధించవచ్చని ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నారు. అనుకున్న లక్ష్యం కోసం ప్రణాళికను ఆచరిస్తే మంచి విజయాన్ని సాధించవచ్చని సూచించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ మోసాలు, మాదకద్రవ్యాలు అత్యంత ప్రమాదకరంగా మారాయని వీటి నిర్మూలనలలో విద్యార్థులు యువత అంబాసిడర్స్ లాగా పనిచేసి ఇతరులను చైతన్యవంతం చేయాలని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ అనేది అబద్ధమని గుర్తుంచుకోవాలని అన్నారు. భ్రూణహత్యలు అన్నవి అత్యంత తీవ్రమైన నేరాలు అని ఒక మహిళగా కడుపులో ఉన్నది ఆడపిల్లని తెలుసుకొని విచక్షణ కోల్పోయి కడుపులోనే పసి మొగ్గలను చంపేస్తున్నారు. ఇది చాలా ఆవేదన కల్పించే అంశం అన్నారు. చట్టాల గురించి వివరించడం కోసం పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక అంశాలు రుగ్మతలపట్ల ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాము అని తెలిపారు. పోలీసులు స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజలతో భాగస్వామ్యమై నేరాల నివారణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. పండుగలు కార్యక్రమాలు అనే ఎలాంటివి లేకుండా కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ సమాజ భద్రత, ప్రజల రక్షణలో నిరంతరం పనిచేస్తున్నారు. పోలీసులు ఉన్నది ప్రజల కోసం అని గ్రహించాలి పోలీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ అనేది మంచి వారి కోసమే నేరాలు, తప్పులు చేసే వారికి స్నేహంపూర్వక పోలీసింగ్ ఉండదు అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలు పెట్టుకుంటారు, నియంత్రణ లేకుండా వేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారినపడి మృత్యువాత పడితే తల్లిదండ్రులకు కడుపు శోకం మిగులుతుందని గుర్తు చేశారు. మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రుల కలలను ఆవిరి చేయొద్దు అని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజనల్ డిఎస్పి ప్రసన్నకుమార్, సూర్యాపేట పట్టణ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రామారావు, షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ, సిసిఎస్ ఎస్ఐ అనిల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాలరాజు, పోలీస్ కళాబృందం, విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దసరా కిక్కు...... లేనట్టేనా......?

(మొదటిపేజీ తరువాయి)

కఠిన చర్యలు చేపడుతామని ఎక్సైజ్ శాఖ బందోబస్తు చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది. జిల్లాలో ప్రతిరోజు 5 కోట్లకు పైగా లిక్కర్ అమ్మకాలు జరుగుతాయని నెలకు సుమారు 150 కోట్లకు పైబడి అమ్మకాలు జరిగి ఆదాయం సమకూరనుంది. గత ఏడాది దసరా పండుగ సందర్భంగా సుమారు 6 లక్షల కేసుల లిక్కర్ సీసాలు మూడు లక్షల కేసుల బీర్లు అమ్ముడుపోయినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు పేర్కొన్నట్లు సమాచారం. ఈసారి దసరా పండగ గాంధీ జయంతి ఒకే రోజు రావడం మద్యం దుకాణాలను మూసి వేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు ప్రకటించడంతో మద్యం అమ్మకాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. దీంతో రాష్ట్ర ఖజానాకు భారీగా గండిపడే అవకాశం లేకపోలేదు. దసరాకి మాంసప్రియులైన ప్రతి ఒక్కరు ముక్క కోసం ఆందోళన చెందుతున్నారు. మేకలు పొట్టేలు, గొర్రెలు, మేకపోతులను కోసి వాటాలు వేసుకుంటారు. మరి కొంతమంది నాటు కోళ్లు, ఫారం కోళ్లు, చేపలు, రొయ్యలకు సైతం మస్తు గిరాకీ ఉంటుంది. ఇలా ప్రతి ఒక్కరు దసరా పండుగను జరుపుకుంటారు. గ్రామాల్లో, పట్టణాలలోని వ్యాపారస్తులు, దుకాణదారులు పెద్దపెద్ద వాహనాల యాజమానులు దసరా పండుగ సందర్భంగా వారి దుకాణాలు, వాహనాల ముందు మేకపోతులు, గొర్రె పొడేళ్లను బలి ఇవ్వడం ఆనవాయితీ. ఇందుకోసం కొంతమంది ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున మేకలు, గొర్రెలు, కోళ్లు, చేపలు, రొయ్యలు వ్యాపారులు దిగుబడి చేసుకుంటారు. అయితే ఈ దసరాకు ఒక వేల మాంసం దుకాణాలను మూసివేసినట్లయితే ముక్కపై కూడా తీవ్ర ప్రభావం ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకు ఈ దసరా పండుగ ముక్క, చుక్క లేకుండా జరుగుతదా లేదో వేచి చూడాల్సిందే...

# యాదగిరిగుట్ట పిహెచ్‌సిలో స్పెషల్ హెల్త్ క్యాంప్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యాదగిరిగుట్టలో ప్రత్యేక హెల్త్ క్యాంపు బుధవారం ఏర్పాటు చేశారు. అందులో 4గురు స్పెసిలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు. డెంటల్ డాక్టర్ సుమంగళి, డెర్మటాలజిస్ట్ డాక్టర్ అక్షిత, ఈఎన్‌టి డాక్టర్. సౌజన్య, డాక్టర్ సాగరిక, జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారిని డాక్టర్ శిల్పిని, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.క్యాంపులో మండల ప్రజలు 185 మంది వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చి పరీక్షలు చేసుకొని మందులు తీసుకోవడం జరిగింది. ఈ క్యాంప్‌లో 42 మంది చర్మానికి సంబందించిన వారు పాల్గొన్నారు. 35 మంది డెంటల్ సమస్య వీరు క్యాంపుకు రాగా, వీరి అందరికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. క్యాంపులో దంతాలు చర్మం తదితర ఆరోగ్య సమస్యలతో ఉన్నవారు క్యాంపుకు హాజరుకాగా వీరికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఈ హెల్త్ క్యాంప్ లో పెద్ద ఎత్తున స్థానికులతో పాటు మండలంలోని ఇతర ప్రాంతాల నుండి కూడా రోగులు హాజరై హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకున్నారు.

# ఆలేరులో కామ్రేడ్ ముక్తార్ పాషన్న 5వ వర్ధంతి సభ



ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణంలో ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు కామ్రేడ్ ముక్తార్ పాషన్న అయిదవ వర్ధంతి సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న సీపీఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యునిగా, ఐఎఫ్‌టియు అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా ప్రజలు, రైతులు, కూలీలు, కార్మిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో ఉద్యమాలను నిర్మించారని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ విప్లవ పోరాటాలను ముందుకు నడిపించారని, కరోనా సమయంలో ఆయన మరణం భారత కార్మిక వర్గ పోరాటాలకు పెద్ద నష్టం అని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం జీఎస్టీ పేరుతో కోట్లాది రూపాయల ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపి నడ్డి విరిచిందని, ఇప్పుడు తగ్గింపుల పేరుతో మోసం చేస్తోందని ఆయన విమర్శించారు.అలాగే గత 11 సంవత్సరాలలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో ప్రజలు నలిగిపోయారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని, ప్రజలు ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.భిక్షపతి, జిల్లా నాయకులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్, ఐఎఫ్‌టియు నాయకులు పద్మ సుదర్శన్,గడ్డం నాగరాజు, ఇతర జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోగ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో భోగ శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల నరసింహులు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు అంకం రాజయ్య, అంకం రమేష్, గాదె సోమిరెడ్డి, రాస మల్ల కొండల్, అంకం పురుషోత్తం, మోహన్ పాల్గొన్నారు.

# 8మంది పేకాట ఆడుతూ... అరెస్టు రిమాండ్‌కు తరలింపు

కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని జీ యడవల్లి గ్రామానికి చెందిన 8 మంది పేకాట ఆడుతున్న వారిని మంగళవారం రాత్రి 1గంట సమయంలో పట్టుకున్నట్లు కనగల్ ఎస్ఐ రాజీవ్‌రెడ్డి తెలిపారు. వీరి వద్దనుంచి 8 మోటారు సైకిల్, 8సెల్‌ఫోన్‌లు, రూ.26,300 నగదును స్వాదీనం చెసుకున్నట్లు వివరించారు. సట్టుబడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుని కేసునమోదు చేసిన ట్లు పేర్కోన్నారు.వీరి వద్దనుంచి 104 పేక ముక్కలు సైతం స్వాదీనం పరుచుకున్నట్లు తెలిపారు.పేకాట ఆడుతున్న వారిని ఎవ్వరినైన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## జిల్లా పరిధిలో ఉన్న హెచ్ఎండిఏ చెరువులు కబ్జాల పై

# జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లాలో హెచ్ఎండి ఏ పరిధిలో ఉన్న చెరువులు కబ్జాలపై బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంత రావు సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎండిఏ పరిధిలో ఎన్ని చెరువులు ఉన్నాయని, అన్ని చెరువులకి బఫర్ జోన్లు ఉన్నాయా, చెరువులు ఏమైనా కబ్జాకి గుర్యయ్యాయా అని సంబంధిత అధికారులు ను అడిగి తెలుసుకున్నారు. అన్ని చెరువులు ఒకసారి సర్వే చేసి బఫర్ జోన్‌లో ప్లేస్ కబ్జా చేసి ఏమైనా కట్టడాలు చేశారా వాటిని గుర్తించాలన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకి జిల్లాలో కొన్ని చెరువులు నిండి బఫర్ జోన్‌లు కట్టడాలు కట్టడంతో ఇండ్లల్లోకి నీళ్లు వచ్చి ప్రజలు ఇబ్బందులు పడ్డారని అన్నారు. అలాంటి వాటిని గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు హెచ్ఎండిఏ పరిధిలో చిన్న చిన్న కుంటలు కబ్జా చేసి లేఅవుట్ల చేస్తున్నారని అలాంటి వాటిని మళ్లీ పరిశీలించి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సీజన్‌లో అన్ని చెరువులు కుంటలు నిండుగా ఉన్నాయని కాబట్టి ఒకసారి ఎఫ్టీఎల్ పరిధిలో సర్వే చేపట్టి కబ్జా గురైన వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా టోకెన్లు రైతు వేదికలలోనే పొందాలి

## పిఏసిఎస్ ఛైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండలంలోని రైతులందరికీ ప్రయోజనం చేకూరే విధంగా ఇకనుండి యూరియా టోకెన్లను స్థానికంగా ఉన్న రైతు వేదికలలోనే పంపిణీ చేయనున్నట్లు పిఏసిఎస్ ఛైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రానికి గ్రామాలనుంచి వచ్చిన రైతులు యూరియా తీసుకోవడానికి అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని దానిని గ్రహించి ఇక మీదట క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలలోనే టోకెన్లను అందించి యూరియాను మాత్రం పిఏసిఎస్ కార్యాలయంలో అందజేయనున్నట్లు వారు తెలిపారు. నేడు నూతనకల్ రైతు వేదికలో, రేపు దిర్శనపల్లి రైతు వేదికలో, 27న తాళ్ల సింగారం రైతు వేదికలో, అక్టోబర్ 1న మిరియాల రైతు వేదికలో యూరియా టోకెన్లు అందజేయనున్నట్లు వారు తెలిపారు. యూరియా టోకెన్లు అందించే సమయంలోనే యూరియా ఎప్పుడు పంపిణీ చేసే విషయాన్ని తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లారెడ్డి, ఎస్ఐ నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు జానయ్య, సాయిప్రసాద్, మౌనిక, భవ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన డిసిసిబి ఛైర్మన్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన మేడి యాదగిరి, పోగుల సుభాష్‌లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి బుదవారం ఇరువురి కుటుంబ సభ్యులకు రూ.20,000 నగదును స్థానిక నాయకుల ద్వారా పంపించగా అట్టి నగదును స్థానిక నాయకులు ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించి నగదును అందజేశారు. మానవత్వంతో ఇరువురి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉకోండి తాజా మాజీ సర్పంచ్ నడింపేల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదయ్య, నిమ్మల స్వామి, భీమగోని స్వామి, మాదగోని రుషిగౌడ్, భీమగొని ముత్యాలు, మాధగొని దేవలోకం, బొడ్డుపల్లి సత్తయ్య, బోయపల్లి శంకర్ బోయపల్లి వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంట చేలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : పత్తి పంటపై ఆకు ముడత ఎండు తెగులు సోకగా నివారణ చర్యలపై బుదవారం సహాయక వ్యవసాయ సంచాలకులు బి.వేణుగోపాల్ మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ, వ్యవసాయ విస్తరణ అధికారి జి.మౌనికలు పత్తి పంట చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులకు పలు సూచనలు చేస్తూ రైతులు వర్షాలు కురవడం ఆగిన తర్వాత పత్తి చేలలో పంట పై తెగులు ఆశించే అవకాశం ఉన్నందున వెంటనే రైతులు శిలీంధ్రనాశిని మందులను సూచించిన మోతాదులో పిచికారి చేసుకోవాలనీ తెలిపారు. ఈ తెగుళ్ళు సోకిన పత్తి పంటపై ఆరంభంలో ఆకులపై చిన్న, అసమాన్యమైన గోధుమ గాఢ గోధుమ రంగు మచ్చలు కనిపిస్తాయనీ తెలిపారు.నివారణ చర్యలకు మొదటి దఫాలో కార్బెండ జిమ్‌మాంకోజెబ్ కాంబినేషన్ 2.5 గ్రాములు లీటర్ నీటికి వారం రోజులలో రెండవ దఫా ప్రొపికోనజోల్ 25 %జుజ% ఏ 0.1% 1 మి.లీ/లీటర్ లేదా టెబ్యూకోనాజోల్ (ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్) కాంబినేషన్ 0.6 గ్రాము/ లీటర్ నీటికి కలిపి పంటపై పిచికారీ చేయవలెనని సూచించారు.ఎండు తెగులు నివారణకు రైతులు మొక్కల అడుగు భాగాలలో మొదళ్ల వద్ద కార్బెండజిమ్ లీటరు నీటికి రెండు గ్రాములు లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాముల చొప్పున కలిపి మొక్క మొదళ్ల వద్ద మందు ద్రావణం పోసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.

# నేడు విద్యుత్ అంతరాయం

మునగాల, మేజర్‌న్యూస్ : నేడు మునగాల సబ్‌స్టేషన్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని ఫీడర్లకు మునగాల, తడ్వాయి నారాయణగూడెం, ఎస్ఎం.పేట, వివిధ ఇండస్ట్రీలకు విద్యుత్ అంతరాయం ఏర్పడును. కావున ప్రజలందరూ సహకరించగలరు అని ఏఈ వికాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టేదిలేదు

## - హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా విడిచిపెట్టేది లేదని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు తెలిపారు.పాలకవీడు మండలంలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమ నందు గత మూడురోజుల క్రితం జరిగిన కార్మికులకు, యజమాన్యానికి జరిగిన సంఘటనపై బుధవారం స్థానిక పోలీస్టేషన్‌లో సిఐ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ నెల 21న డెక్కన్ సిమెంట్ పరిశ్రమల్లో హాజీ ఏపీబావా కో అనే కంపెనీ ద్వారా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వినోద్ అనే వ్యక్తి గుండెపోటుతో చనిపోయాడు. అతడి మృతికి రూ.20 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఈ నెల 22వ తేదీన ఉదయం సమయంలో డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ మెయిన్ గేట్ ముందు బైఠాయించి ఎవరిని లోనికి వెళ్లకుండా, ఎటువంటి వాహనాలు లోపలకి,బయటకు పోనివ్వకుండా రూ.20లక్షలు డిమాండ్ చేస్తూ ధర్నా చేస్తుండగా డెక్కన్ సిమెంట్ యజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు పాలకవీడు ఎస్ఐ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఏదైనా సమస్య ఉన్న యెడల డెక్కన్ సిమెంట్ యజమాన్యంతో మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోమని చెప్పి ధర్నా చేస్తున్న వారిని సముదాయిస్తుండగా అందులో ముఖేష్ ప్రసాద్, మంజీత్‌కుమార్,మన్సూర్‌అలం, శక్తిచౌహాన్, రవిశంకర్ సహాని, కిసాన్‌సహాని, ధనుంజయ్, కమలేష్‌యాదవ్, ఉమేష్ కుమార్ యాదవ్, భానుపొల్దార్, విక్రమ్‌కుమార్,అభిషేక్‌కుమార్, రాహుల్‌కుమార్, మన్సూర్‌అన్సారీ, సచిన్‌విశ్వకర్మతో పాటు మరికొంత మంది వ్యక్తులు ఒక గ్రూపుగా ఏర్పడి కర్రలు, రాళ్లతో ఒక్కసారికి పోలీస్ వారిని చంపి ఆయన తన డిమాండ్లను నెరవేర్చుకోవాలని ఉద్దేశంతో పాలకవీడు ఎస్ఐ, తన సిబ్బందిపై రాళ్లతో దాడి చేయగా అట్టి దాడిలో ఎస్ఐకి, హోంగార్డు గోపికి గాయాలు అయ్యాయి. కార్మికులు చేసిన దాడిలో పోలీస్ వారి ప్రభుత్వవాహనం అద్దాలు పూర్తిగా ధ్వంసం కాగా ఇట్టి విషయంలో పాలకవీడు ఎస్ఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిఐ చరమందరాజు దర్యాప్తు తీసుకుని తన సిబ్బంది మూడు గ్రూపులుగా ఏర్పాటు చేసి సిసి కెమెరాల్లో రికార్డు అయిన వ్యక్తులను గుర్తించి ఈ నెల 23వ తేదీన మధ్యాహ్నం సమయంలో విష్ణుపురం రైల్వేస్టేషన్ వద్ద ఏ1, ఏ4 నిందితులను పట్టుబడి చేసి వారిని విచారించగా వారు మిగతా ఏ5 నుండి ఏ15 నేరస్తుల పేర్లు తెలపగా వారిని డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ లేబర్ కాలనీలో ఏ5 ఒక్కడు పరారీలో ఉండగా మిగత ఏ6,ఏ15 నేరస్తులను పట్టుకుని వారి వద్ద నుండి గొడవకు ఉపయోగించిన క ర్రలను స్వాధీనం చేసుకుని కోర్టుకు రిమాండ్ తరలించామని, పరారీలో ఉన్న ఏ5 నేరస్తుడిని త్వరలో పట్టుకుంటామని సిఐ తెలిపారు. సమావేశంలో ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గాదేవి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, చింతపల్లి మండల మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను బుధవారం దుర్గామాత ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వేద బ్రాహ్మణులు ఆశీర్వదించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ శ్రీదేవి, మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్, కిరాణా అసోసియేషన్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఊరే సురేష్, రాచముల్ల రమేష్, అశోక్, బండారు సీతా రాములు గోడకొండ్ల, వేణుగోపాల స్వామి గుడి మాజీ చైర్మన్ అంగిరేకుల గోపాల్, గోవర్ధనా చారి తదితరులు ఉన్నారు. పూజకు వచ్చిన సందర్భంగా అందరికీ తీర్థప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ తెలిపారు. అదేవిధంగా మాల వెంకటేశ్వర్‌నగర్‌లోని గాయత్రి పీఠం, త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు, గోడకొండ్ల రచ్చ బండ దగ్గర ఏర్పాటు చేసిన దుర్గామాతకు తక్కలపెల్లి, పోలపల్లి రాంనగర్, చింత పల్లి, వెంకటంపేట, కురుమేడులోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**గుర్రంపోడ్ :** గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామంలో దసరా శరన్నవరాత్రుల్లో



భాగంగా మూడవ రోజు (బుధవారం)దుర్గామాత అన్నపూర్ణదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత రోజుకో అవతారంలో దర్శనం ఇస్తుండడంతో దానికి అనుగుణంగా భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో ప్రత్యేక మండపాలు నిర్మించి నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతి రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకున్నారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత కమిటీ సభ్యులు ప్రవీణ్, నవీన్, సురేష్, వంశీ, నాగరాజు, శివ, కిషోర్, సిద్దు, నరేష్, శ్రీకాంత్, అనిల్, పండు, మహేష్, గోపి పాలడుగు సూర్య తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా స్థానిక ఆర్య వైశ్య సంఘంలో



ప్రతిష్టించిన శ్రీ కనక దుర్గామాత వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పి.సూరిబాబు శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారిని గాయత్రి మాతా, అన్నపూర్ణాదేవి రూపంలో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య-ధనమ్మ, మొగుళ్లపల్లి చంద్రశేఖర్-శ్రావణి, గౌరవ అధ్యక్షుడు సోమ వెంకటేశ్వర్లు-కవిత, సోమ కార్తీక్- మమత పూజా కార్యక్రమములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు అమ్మవారు అన్న



పూర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రేణికుంట గ్రామంలో భవాని సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద బుధవారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజపేట ఎస్ఐ అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అన్న ప్రసాద దాతలు బల్ల చంద్రమౌళి, ఎరుకలి నరసింహులు, గౌడ ఐలయ్య, నరేష్, మైల కరుణాకర్, భవాని సేన సభ్యులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ పట్టణంలోని అశోక్ నగర్‌లో శరన్నవరాత్రుల్లో



భాగంగా మూడో రోజు బుధవారం దుర్గామాత అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చిలుకూరు గణేష్ జ్యోతి దంపతులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా చలువ పందిరిలో కొలువైన అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన దుర్గమ్మ.. సమస్త జీవకోటికి ప్రాణాధారమైన ఆహారాన్ని అందించే దేవతగా శ్రీ అన్నపూర్ణదేవి అని అన్నారు. అన్నం.. జీవుల మనుగడకు ఆధారం. అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపమని అందుకే నా వంతుగా అమ్మవారి కృపతో కొందరికి అన్న ప్రసాద వితరణ చేసామన్నారు. అన్నపూర్ణ దేవిని పూజిస్తే.. ఆకలిదప్పులు తదితర బాధలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నూకల సాయి విమల్ రెడ్డి శ్రీధర్ నాగమణి కరుణాకర్ బండి అభిలాష్, లక్ష్మణ్, మల్లిగంటి కృష్ణ,ఆంజనేయులు, అశోక్ రెడ్డి సతీష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరి కొండ :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం



అనుబంధ ఆలయమైన పర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీదేవీ నవరాత్రోత్సవాల సందర్భంగా బుధవారం మూడవ రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవీగా భక్తులకు దర్శనం, బుధవారం ఉదయం ప్రాతఃకాల పూజ అర్చ నలు పారాయణాలు శ్రీదేవీ మూల మంత్ర జపం మధ్యాహ్నం శ్రీదేవీ చతుషష్టి ఉపచార పూజ నీరాజన మంత్ర పుష్పములు తీర్థప్రసాద వినియోగం జరిగినాయి. ఈ కార్యక్రమములో ఏఈఓ రఘు, శంకర్ నాయక్, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవములు 25వ వార్షికోత్సవం బుధవారం శ్రీ బుధవారం కనకదుర్గ అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అవతారంతో భక్తులకు దర్శనమిస్తుంది అన్నపూర్ణ దేవి అవతారంలో ప్రజలకు కడుపు నిండా తిండిబెట్టే అభయ హస్తమిం



చే తల్లిగా దర్శనమిస్తుందని ఆలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు అన్నారు శ్రీ కనకదుర్గాదేవి ఆలయాన్ని మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరీ శ్రీను వాసు వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు గౌరీ శ్రీనివాస్‌కి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ నిర్మాణకర్త బంటు వెంకటేశ్వర్లు శాలువాతో ఘనంగా సత్కరించిన రూ.శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పాడిపంట పశువు, శిశువు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామములో వరి పంటలు ఎక్కువ దిగుబడి వచ్చి రైతులు ఆనందంతో తులతూగాలని వారన్నారు సన్మానం చేసినవారిలో గుంటి గోపిగుంటి శ్రీనివాస్, రాయపూడి లవ కుమార్, రావిరాల శంకర్, మేరెడ్డి వెంకట్ రెడ్డి, కన్నేకంటి శంకరయ్య, మేరెడ్డి సుగుణ, కె.లలిత, రాములు, వెంకన్న, వీరయ్య, సునీత, కవిత తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణదేవి అవతారం సందర్భంగా



బుధవారం మండలకేంద్రంలో పలు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మండపాల వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేణుగోపాల స్వామి ఆలయం వద్ద రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపం వద్ద మాజీ జెడ్పీటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. మండలకేంద్రంలోని హారికా స్కూల్ వద్ద దుర్గా దేవి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపం వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,గోళి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్‌లు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పలుగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ టంటం లక్ష్మయ్య, కాసుల సత్యనారాయణ గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్,బెండె ప్రవీణ్, వేణు, నరేష్, టంటం రఘు, కాసుల రఘునందన్ గౌడ్,పొట్ట నవీన్‌కుమార్, శ్రీధర్,గౌరుకంటి శివకుమార్, బద్దం వాసుదేవరెడ్డి,సోమ శివకుమార్, ఉప్పలాంచి శ్రీకాంత్,రాళ్లబండి వెంకటేష్ గౌడ్, నెల్లుట్ల సుధాకర్, నరేష్, మహేష్,సదానంద్ గౌడ్,దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### యూరియా కష్టాలను తీర్చి రైతులను ఆదుకోవాలని

# సిపిఎం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామానికి చెందినటువంటి రైతాంగం ఇప్పటివరకు పూర్తిస్థాయిలో యూరియా అంధక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామానికి దాదాపు 12 వేల యూరియా బస్తాలు అవసరం ఉండగా ఈరోజు వరకు 3774 బస్తాలు మాత్రమే గ్రామానికి రావడం జరిగిందని దాంతో రైతాంగం ఇతర గ్రామాలు, ఇతర సొసైటీల మీద ఆధారపడి యూరియా తెచ్చుకున్నప్పటికీ ఇప్పటికీ పూర్తిస్థాయిలో రాకపోవడంతో పంటలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. తక్షణమేటువంటి సమస్యను పరిష్కారం చేయడం కోసం వ్యవసాయ అధికారులతో మాట్లాడి కేవలం తడకమళ్ళ గ్రామం ఏ కాకుండా కాకుండా ఈ నియోజకవర్గంలో ఉన్నటువంటి ఏ గ్రామంలో కొరత ఉందో వ్యవసాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ వ్యవసాయ పంట సీజన్లో సొసైటీలను కేవలం వచ్చిన విగ్రహాలు గాని చేశారని సొసైటీ నుండి రైతులకు యూరియా అందాల్సి ఉన్నప్పటికీ ఆ ప్రయత్నం జరగలేదని వారు తెలిపారు. వీటి పైన కూడా విచారణ చేయాల్సిన అవసరం ఉన్నదని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి, టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, మండల నాయకులు జిల్లా నగేష్, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టె నాగరాజుయాదవ్ బుధవారం ప్రైవేట్ టీచర్లతో కలిసి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాగరాజుయాదవ్ మాట్లాడుతూ ఎంతో మంది ప్రైవేట్ టీచర్లు సరైన జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని,ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అర్హులైన ప్రైవేట్ టీచర్లకు ఇందిరమ్మ ఇండ్లు, సింగిల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ తరపున ఆర్డీవో శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చీకాకోళ్ల శ్రీనివాసచారి, పిల్లి ఆనంద్‌కుమార్, గొట్టె నాగమణి, బెల్లంకొండ సునిత, రేపాకుల నాగప్రశాంతి, కోలపూడి రవి,పింగళి నర్సిరెడ్డి, ఉమా,ఉష, మౌనిక,వినోద,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సర్కిల్ పోలీస్టేషన్‌ల పరిధిలో త్వరలో

# 150 సిసి కెమెరాలు ఏర్పాటు

## – సిఐ చరమందరాజు



హుజూర్‌నగ ర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఉన్న అన్ని పోలీస్టేషన్‌ల పరిధిలో త్వరలో 150 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించనున్నామని సిఐ చరమందరాజు తెలిపారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజల భద్రత కోసం సర్కిల్ పరిధిలో దొంగతనాలు, చట్టవ్యతిరేక చర్యలు జరగ కుండా, నేరాలను తగ్గించడమే కాకుండా సమాజంలో భద్రతా వాతావరణం నెలకొల్పడమే తమ లక్ష్య మన్నారు. భద్రత అనేది వ్యక్తిగత అవసరమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని, సిసి కె మెరాల వినియోగాన్ని ప్రతి పౌరుడు తమ జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా స్వీకరించాలన్నారు. ప్రజలు తమ ఇండల్లో, వ్యాపార,వాణిజ్య ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులకు సహ కరించాలన్నారు. భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు ప్రతి పౌరుడి కర్తవ్యం కూడా అని ఆయన అన్నారు.

# జ్యోతిరావుపూలేసావిత్రి బాయి పూలే చిత్రపటాలకు నివాళులు

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: జ్యోతిరావుపూలే, సావిత్రిబాయిపూలేలు స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ఏర్పాటై 152 వ సంవత్సరం సందర్భంగా బుధవారం పట్టణంలో సిపిఐ (ఎంఎల్)మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి వాస పల్లయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావుపూలే,సావిత్రిబాయిపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సయ్యద్ హుస్సేన్, వాస కరుణాకర్ , షేక్ రజాక్, చందనబోయిన లక్ష్మీ, వేమునూరు పావని, సయ్యద్ రేష్మ, శ్యామల,మరియమ్మ, నరసమ్మ,లక్ష్మయ్య, సయ్యద్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# జీఎస్టీ తగ్గింపు ఫలాలు పేదప్రజలు అందాలి

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ స్లాబ్ విధానం వలన పేద ప్రజలకు న్యాయం జరగడం లేదని తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయనాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానికంగా జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిరాణ సరుకులపై ఏ మాత్రం రేటు తగ్గలేద న్నారు. పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీ రేటు తగ్గిస్తే అది మధ్య దళారులకే లాభం చేకూరేలా ఉంది తప్ప ఏ మాత్రం సామాన్యులకు ఉపయోగపడటం లేదని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి, చిలకరాజు శ్రీను,పరికె భరత్ పాల్గొన్నారు.

# రక్షకభటులకు ఆరోగ్యరక్షణగా సహస్ర ఫౌండేషన్

## – సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్



చౌటుప్పల్, మేజర్ న్యూస్‌: పట్టణ కేంద్రంలోని స్థానిక రక్షక భటుల కార్యలయంలో ఏసీపీ మధుసూధన్ రెడ్డి, సిఐ మన్మధ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బందికి సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్ హోమియో వ్యాధి నివారణ ఔషదాలు పంపిణీ బుధవారం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. వర్షకాలంలో అంటూవ్యాధులు ప్రబలకుండా పోలీసులు ఆరోగ్యంగా ఉంటేనే తమ విధిని సక్రమంగా నిర్వర్తిస్తారని అన్నారు. ముఖ్యంగా శరీరంలో కోలేస్ట్రాల్ ఎక్కువ ఉండటం చేత గుండె జబ్బులు వస్తాయని, ఎప్పటికప్పుడు రక్తపరీక్షలు చేసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# అంగన్‌వాడీలో పోషణ్ అభియాన్ కార్యక్రమం



నాగారం మేజర్ న్యూస్ : తల్లి పాలే బిడ్డకు శ్రేయస్కరం అని సబ్ సెంటర్ వైద్యాధికారి హర్షవర్ధన్ అన్నారు. బుధవారం మండలంలోని డి.కొత్తపల్లి గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందించడమే పోషణ్ అభియాన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. అదేవిధంగా ఆకు కూరలు, వేరుశనగలలో అధిక ప్రోటీన్స్ ఉంటాయని అవి ఆహారంగా తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు ప్రసవం అనంతరం గంటలోపు పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని తద్వారా భవిష్యత్తులో పిల్లలకు ఇమ్యూనిటీ శక్తి పెరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు సరస్వతి, కాంతమ్మ, జయమ్మ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ నిర్మించవద్దంటూ అధికారులకు వినతి



తిరుమలగిరి మేజర్ న్యూస్ : తిరుమలగిరి చౌరస్తాలో ఫ్లైఓవర్ వద్దు రోడ్డు ముద్దు అంటూ నినాదాలతో తిరుమలగిరి చౌరస్తా దద్దరిల్లింది. ఫ్లైఓవర్ నిర్మాణానికి వచ్చిన అధికారులను ఫ్లైఓవర్ వేయొద్దు అంటూ వ్యాపారస్తులు, ప్రజలు, చిరు వ్యాపారులు అడ్డుకున్నారు. చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం జరిగితే వ్యాపార రంగం పూర్తిగా దెబ్బతింటుందని దాదాపు 2 వేల మంది వ్యాపారస్తులు, చిరు వ్యాపారులు జీవనోపాధి లేకుండా వారి కుటుంబాలు పూర్తిగా రోడ్డుప పడే పరిస్థితి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైతే రోడ్డు వెడెల్పుకు సహకరిస్తామని అన్నారు. అనంతరం అధికారులు ఏడబ్ల్యు రామరాజు, డిఈ శ్రీధర్‌లకు ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల జరిగే నష్టాలపై వినతిపత్రం సమర్పించారు. ఎట్టి పరిస్థితుల్లో చౌరస్తాలో ఫ్లైఓవర్ నిర్మాణం చేయవద్దు అంటూ వేడుకున్నారు. మీ మెమోరాండాన్ని పై అధికారులకు పంపించి మీ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్తామని ఏడబ్ల్యు రామరాజు, డిఈ శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని సతీష్, కందుకూరి ప్రవీణ్, త్రిశూల్, గుండా భాస్కర్, గజ్జల శేఖర్, ఎల్సోజు శ్రీను, ఉపేందర్, రమేష్, శేఖర్, వీరమ్మ, రేణుక, రవిందర్, శ్యామ్, కృష్ణ, బత్తుల శ్రీను, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రరావు తండ్రి పార్థివదేహానికి

# నివాళులర్పించిన మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



తుంగతుర్తి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సిఈవో మరియు డిప్యూటీ సిఈవోల సంఘం అధ్యక్షుడు బి.రాఘవేంద్రరావు తండ్రి తిరుమలరావు తుంగతుర్తి మండల కేంద్రంలోని అతని నివాసంలో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు పార్థివదేహానికి నివాళులర్పిం చారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, బంధుమిత్రులు ప్రజలు పాల్గొన్నారు.

# వ్యాపారరంగాల్లో సేవలు చిరస్మరణీయం

హుజూర్‌నగర్‌టౌన్,మేజర్‌న్యూస్‌: గెల్లి అప్పారావుఅరుణ దంపతుల వ్యాపార సేవారంగాలలో వారి సేవలు చిరస్మరణీయమని డిసిసి ప్రధాన కార్యదర్శి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనవి అన్నారు. బుధవారం స్థానిక గడ్డిరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఇటీవల మృతిచెందిన గెల్లి అప్పారావుఅరుణ దంపతుల సంతాపసభలో వారు మాట్లాడారు. సుదీర్ఘకాలం వ్యాపార సేవా రంగాలలో వారు చేసిన కృషి మరువలేనిదన్నారు. పలువురు కాంగ్రెస్, వివిధ పార్టీల,వ్యాపారవర్గాల నాయకులు మాట్లాడుతూ గెల్లి అప్పారావుఅరుణ దంపతులు అభివృద్ధిసేవ, ఆధ్యాత్మిక రంగాలలో వారి కృషి భవిష్యత్ తరాలవారికి ఆదర్శమన్నారు. సహృదయ దంపతులు రోజువ్యవధిలో మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యాపార వర్గాల నాయకులు,బంధుమిత్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా భావాన్ని అలవర్చుకోవాలి

## - మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రోగ్రాం అధికారి ముద్దలేటి పసుపుల



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సేవా భవాని అలవర్చుకోవడం ద్వారా ఉన్నతమైన జీవితాన్ని పొందుతారని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రోగ్రాం ఆఫీసర్ ముద్దులేటి పసుపుల అన్నారు. బుధవారము భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో మండలంలోని జలాల్పురం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి సేవా భవాని అలవర్చుకోవడం ద్వారా ఉత్తమమైన క్రమశిక్షణ విద్యార్థుల్లో ఏర్పడుతుందని ఆయన తెలిపారు. సేవా కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు గ్రామాల్లోని సేవ చేయడంతో పాటు గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కోరారు. పట్టణాల నుండి గ్రామాల వైపు వ్యాపిస్తున్న మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిస కావద్దని యువతని దూరంగా ఉంచే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి శ్రమదానం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కళాశాల ప్రిన్సిపల్ బి.సురేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జ్యోతి, సాయి వర్ధన్, గ్రామ నాయకులు పాలకూర ఆగయ్య, గోరంటి ప్రదీప్ రెడ్డి, వినయ్ రెడ్డి, కేసారం సురేందర్, నక్క శ్రీనివాస్ రెడ్డి, శాపాక రాజు, పూర్వ విద్యార్థులు వంశీ, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్ కుమార్, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, శివ శంకర్, గౌడ్, వెంకటేష్, వెంకట్ రెడ్డి, రేణుకా దేవి, స్వాతి, చందన, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు బుధవారము మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి దసరా పండుగను పురస్కరించుకొని దసరా కానుకగా నూతన దుస్తులను వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అందేకర్ రామ్లాల్, ఎండి షాబర్ ఖాన్, లింగాల సురేష్, అందెల రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దోసపాటి శ్రీరామ్, యూత్ కార్యదర్శి గడ్డం బిట్టు, బంధారపు అఖిల్, బండిగారి సిద్దు, బందరపు సన్నీ, బందారపు రాకేష్, బొడిగె ఆర్యన్, గ్రామ పెద్దలు మరియు యువకులు, కార్మికులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఫైర్ మాక్ డ్రిల్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన యాదగిరి గుట్టలో బుధవారం ఫైర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ అధికారులు సిబ్బంది, బీడి టీం సిబ్బంది, హోంగార్డ్లు, ప్రైవేట్ సెక్యూరిటీ, దేవస్థాన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట సిఎస్ఓ/ ఇన్స్పెక్టర్ కే.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

మునగాల, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో బుధవారం జర్నలిస్టు సంఘాల నాయకులు కమిటీల సభ్యులు యూనియన్లకు అతీతంగా మండల కేంద్రంలో జాతీయ రహదారి పైన నిరసన కార్యక్ర మం చేపట్టారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్ని జిల్లా కేంద్రాల్లో,నియోజకవర్గ కేంద్రాల్లో ప్రెస్‌క్లబ్ భవనాలు నిర్మించాలని కోరారు. ప్రెస్ క్లబ్ సొంత భవనాలు లేక జర్నలిస్టు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఎటువంటి వేతనాలు లేకుండా ప్రజలకు ప్రభుత్వానికి ఉచితంగా సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి వేళల్లో లక్షల్లో వేతనాలు తీసుకుంటున్న ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులు తిరిగి ప్రత్యేక సౌకర్యాలు పొందుకుంటున్నారని గుర్తు చేశారు.అలాంటిది ఎన్నో సంవత్సరాలుగా ఇదే వృత్తిలో కొనసాగుతూ ఉచిత సేవ చేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం గుర్తించకపోవడం చెప్పండి సరేంది కాదన్నారు. ప్రభుత్వాలు కొన్ని మీడియా సంస్థల యాజమాన్యాలను గుప్పెట్లో పెట్టుకొని ఆయా సంస్థలకు ప్రభుత్వ ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరింది అనుకోవడం ప్రభుత్వ బాధ్యతారహిత విధానంతో ఉండడం సరైనది కాదన్నారు.ప్రభుత్వం జర్నలిస్టుల జీవితాలతో ఆడుకోవద్దని ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతేకాకుండా అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా ఎటువంటి ఖర్చు లేకుండా ఆసుపత్రి సేవలు అందుకునే విధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసేవి విషయంలో జాప్యం చేయకుండా వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇంతే కాకుండా ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు అన్ని యూనియన్ల కమిటీ సభ్యులతో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి నాగబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, ఎస్.ఉపేందర్, గోపి, గుంటి శ్రీనివాస్, దుస్స చంద్రశేఖర్, బంగారు శ్రీనివాస్ (సూర్య) పాల్గొన్నారు.




# విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తప్పవు

## - చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి - తోటి విద్యార్థులతో స్నేహంగా ఉండాలి

## - విజ్ఞాన్స్ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులు తమ తోటి విద్యార్థులపై ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని చౌటుప్పల్ ఏసీపీ పి.మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ పి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్-టీజింగ్‌కు పాల్పడకూడదని అలాగే డ్రగ్స్, గంజాయి, సిగరెట్స్, ఇతర మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యవనాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఇక సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడాలని చెప్పారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి ఉన్నత విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కోసం ప్రత్యేక పరివేక్షణ వుండాలన్నారు. కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని తెలియజేశారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ అనే విష సంస్కృతికి దూరంగా ఉండాలని, తోటి విద్యార్థులతో స్నేహంగా



మెలగాలని కోరారు. ర్యాగింగ్‌కు పాల్పడం ద్వారా విద్యార్థి బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో వేధింపులకు గురిచేసినా, గాయపరచినా యాంటి ర్యాగింగ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేస్తే జీవితాంతం బాధపడాల్సి ఉంటుందన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్‌లు చేసిన ఎలాంటి ఇబ్బందులు పెట్టిన వెంటనే ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. విద్యార్థినుల పట్ల గౌరవంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు



పాల్పడేవారి పై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే అధ్యాపకులు లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సమాచారం అందించేందుకు లేదా ఫిర్యాదు చేసేందుకు 1930 లేదా 100 హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, ఫోటో మార్ఫింగ్ వంటి సైబర్ నేరాలపై విద్యార్థుల్లో పోచంపల్లి సైబర్ వారియర్ అంకిత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విజ్ఞాన్స్ యూనివర్సిటీ యాంటీ ర్యాగింగ్ కమిటీ చైర్మన్ డా. వెంకటేశం మారగొని, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య



# విలువైన వస్తువులను ఇంట్లో ఉంచకూడదు

**- ఆలేరు సీఐ యాలాద్రి**



ఆలేరు, మేజర్‌న్యూస్ : విలువైన వస్తువులు ముఖ్యంగా బంగారం, డబ్బులు ఇంట్లో ఉంచకూడదని వాటిని బ్యాంక్ సేఫ్ లేదా లాకర్లలో భద్రపరచాలని ఆలేరు సీఐ యాలాద్రి సూచించారు. బుధ వారం బృందావన కాలనీలో ఇంటి యజమానులతో సమావేశమై, బంగారం ధరలు పెరుగుతున్న నేపథ్యంతో చుట్టుపక్కల దొంగతనాలు పెరుగుతున్నాయని తెలిపారు. కాలనీవాసులు అందరూ కలసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, కొత్తవారు తిరిగినప్పుడు జాగ్రత్తగా గమనించాల్సి నదని, అనుమానం ఉన్న సందర్భంలో వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందని సూచించా రు. దసరా పండుగ సమయాల్లో ఇంటి తాళాలు వేసి,ఎప్పుడూ ఒకరు ఇంట్లో ఉండేలా చూసుకో వాల ఓని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ కుమార్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయ ఇంచార్జి ఈవో రవినాయక్

## వ్యక్తిగత సెలవులో వెళ్లిన ఈవో వెంకట్ రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణా తిరుపతిగా దిన దిన ప్రవర్ధమానంగా వెలుగొం దుతున్న యాదగిరికొండపై కొలువై, కలియుగ ఇతిబాధలు తీర్చే శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి సేవకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రెటరీ జీ.రవి నాయక్ సిద్ధమవుతున్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వెంకట్ రావు తన వ్యక్తిగత అవసరాల రీత్యా నెలరోజుల పాటు సెలవులో వెళ్తుండగా, ఆయన స్థానంలో పూర్తిస్థాయి ఇంచార్జి ఈవోగా రవి నాయక్‌ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పని చేసిన అనుభవం రవినాయక్ ఉండటంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. వేలాదిమంది భక్తుల రాకపోకలు, వీఐపీల తాకిడితో కిటకిటలాడే యాదాద్రి,దసరా సెలవుల నేపథ్యంలో మరింత భక్తజన సందోహంతో నిండి ఉండే అవకాశాలున్న నేపథ్యంలో యువ ఐఏఎస్‌కు ఆలయ బాధ్యతలను అప్పగించడం, ఆయన పనితీరు పై ప్రభుత్వ పెద్దలకున్న నమ్మకానికి నిదర్శనమని పలువురు కొనియాడుతున్నారు. ఇదిలా ఉండగా గురువారం యాదాద్రి ఆలయ ఇంచార్జి ఈవోగా రవి నాయక్ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# ఇప్పర్తిలో పోషణ మాసం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇప్పర్తి గ్రామంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ వై.ధనలక్ష్మి పోషకాహారం గురించి ఆహారపు అలవాట్ల గురించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు బాలామృతం ప్లేస్ పెట్టి క్వాంటిటీ పై అవగాహన కల్పించారు. ప్రీస్కూల్ మెటీరియల్, కిచెన్ గార్డెన్‌ల గురించి చెబుతూ తక్కువ ఖర్చుతో వచ్చే పోషక విలువలతో మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. వెయ్యి రోజుల ప్రాధాన్యత గురించి ఏఎన్ఎం పద్మ పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త కమల, అంగన్‌వాడి హెల్పర్స్ తల్లులు పాల్గొన్నారు.

### భద్రత హెల్త్, న్యూట్రిషన్

# మానసిక సామాజిక సమస్యల పై అవగాహన సదస్సు

## అధికారులతో సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు






భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేస్తున్న "స్నేహ" భద్రత హెల్త్, న్యూట్రిషన్ బాల్య వివాహాల మానసిక సామాజిక సమస్యల పై జిల్లా స్థాయి అవగాహన, సమన్వ య సమావేశం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం పై అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 15-18 ఏళ్ల వయసు గల యువతీ యువకులకు భద్రత, పోషకాహారం, సాధికారత, ఆరోగ్య పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించడమే కాకుండా, వారిని విద్య కొనసాగింపు, ఉపాధి నైపుణ్యాలు, ఆర్థిక స్వావలంబన వైపు దారితీసే చర్యలు చేపడతారు. జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పలు విభాగాలు డీ.ఆర్.డి.ఓ, మహిళా-శిశు సంక్షేమం, విద్య, ఆరోగ్యం, పోలీస్, పంచాయతీ రాజ్, కార్మిక, నైపుణ్యాభివృద్ధి తదితర విభాగాలు కలసి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాయి. స్నేహా సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో యువతీ యువకులకు సమాజంలో భద్రత, హెల్త్, న్యూట్రిషన్, బాల్యవివాహాల నివారణ, మానసిక-సామాజిక సమస్యలు, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై క్రమం తప్పని శిక్షణలు, చర్చలు జరుగుతాయి. జిల్లాలోని ప్రతి గ్రామంలో కనీసం ఐదు నుండి 15 మంది సభ్యులతో స్నేహా సంఘాలు ఏర్పాటు చేసి, నెలకు కనీసం రెండు సార్లు సమావేశాలు నిర్వహించడం జరుగుతుంది. అని ఆయన తెలిపారు. అనంతరం అదనపు డిసిపి లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామములో ఒక పోలీసు ఇట్టి కార్యక్రమములపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావ జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి శ్యాం సుందర్ జిల్లా ఉపాధి కల్పనా అధికారి సాహితి జిల్లా ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ అధికారి రమణి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి మనోహర్ జిల్లా యువజన సంక్షేమ అధికారి దానంజనేయులు మెప్మ డి.రమేష్ అదనపు డి.ఆర్.డి.ఓ కొత్త జంగారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేజర్ ప్రభాకర్ అదనపు ప్రాజెక్ట్ మేనేజర్లు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల,మేజర్ న్యూస్ః రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు ఈ నెల 21వ తేదీ నుండి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించినప్పటికి ప్రభుత్వ ఆదేశాలను లెక్క చేయకుండా ఇష్టారాజ్యంగా కాస్లులు నిర్వహిస్తున్న శ్రీచైతన్య టెక్నో స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రాపోలు వీన్‌కుమార్ సంబంధిత అధికారులను కోరారు. బుధవారం ప్రభుత్వ ఆదేశాలు లెక్క చేయకుండా ప్రైవేట్ తరగతులు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల్లో పాఠశాలలు,కళాశాలలు ఎలాంటి ప్రైవేట్ తరగతులు నిర్వహించకూడదని ప్రభుత్వం హెచ్చరించిందన్నారు. దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రైవేట్ తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలపై విద్యాధికారి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్లెపంగ నాగరాజు,పెరుమాళ్ల సతీష్, ఇంజమూరి రాజేష్, షేక్ ఇంతియాజ్, కనుకు జోసెఫ్, బన్నీ,శివ,భరత్ పాల్గొన్నారు.



### కూలీల మధ్య జరిగిన ఘర్షణలో

# నిర్లక్ష్యం డెక్కన్ సిమెంట్ యజమాన్యానిదే



పాలకవీడు, మేజర్‌న్యూస్ ః గత మూడు రోజుల క్రి తం భవానీపురం డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన పోలీసులకు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ కూలీలకు మధ్య జరిగిన ఘర్షణలో పూర్తి నిర్లక్ష్యం డెక్కన్ సిమెంట్ యజమాన్యానిదేనని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు పెరుమాళ్ల సతీష్ అన్నారు. బుధవారం డెక్కన్ సిమెంట్ పరిశ్రమ ముందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూపికి చెందిన కూలీ ఫ్యాక్టరీ కాలనీలో ఎలా చనిపోయాడో కూడా తెలియకుండా రాత్రిరాత్రే యజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా ఉత్తరప్రదేశ్‌కు పంపించడం జరిగిందని, ఈ సంఘటనపై స్థానికులకు అనుమానాలు ఉన్నాయని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సదరు కూలీ చనిపోయిన రాత్రి పోలీసులకు ఫ్యాక్టరీ యజమాన్యం ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదని, ఆ మరుసటి రోజు వేరే రాష్ట్ర కూలీలు ధర్నా చేస్తున్నారని ఫ్యాక్టరీ యజమాన్యం స్థానికంగా ఉన్న పోలీసులకు ఫోన్ చేయడంలో చిన్న గొడవ అనుకుని పోలీసులు తక్కువ మంది వెళ్లడంతో అక్కడ పోలీసులకు వేరే రాష్ట్ర కూలీలకు మధ్య ఘర్షణ తారాస్థాయికి చేరుకుంద న్నారు. జిల్లా ఎస్పీ కూడా ఫ్యాక్టరీ దగ్గరకు వకచ్చి అసలు ఒకరోజు ముందు చనిపోయిన వేరే రాష్ట్ర కూలీ గురించి పోలీసులకు ముందస్తు సమాచారం ఎందుకు ఇవ్వలేదని, ఆ మృతదేహాన్ని పోస్ట్‌మార్టర్ చేకుండా వేరే రాష్ట్రానికి ఎలా పంపించారని అడగకుండా ఉన్న తీరును చూస్తే స్థానికుల్లో కొంత అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వనందుకు, పోస్టుమార్టం చేయకుండా మృతదేహాన్ని యూపికి పంపించి నందుకు ఫ్యాక్టరీ యజమాన్యంపై, కాంట్రాక్టర్‌పై తక్షణమే జిల్లా ఎస్పీ క్రిమినల్ కేసులను నమోదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏసిబి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను,కృష్ణ,వినోద్,లచ్చిరాం, హనుమ పాల్గొన్నారు.

# 4 నెలలుగా, 8 పాల బిల్లులను ఆపడం మదర్ డైరీకి న్యాయమా ?

## – కలెక్టరేట్ ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : గత 4 నెలలుగా పాడి రైతుల పాలబిల్లులను ఆపడం న్యాయమా అని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకెఎంఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల బిక్ష పతి,జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కల్లెపు అడివయ్య, బేజాడి కుమార్ లు మదర్ డైరీ పాలక వర్గాన్ని ప్రశ్నించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో పాల రైతులకు 8 నెలల పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పాల రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగ భిక్షపతి, అడివయ్య, కుమార్‌లు మాట్లాడుతూ ఆవులను, గేదెలను మేపడం, సాదడం వాటికి పత్తి పిట్టు, మక్కపిండి, మురుకుల దాణ, బెల్లం దాణ తదితర వాటికి అయ్యే ఖర్చులకు,ఇతర అవసరాల నిమిత్తం పాల రైతులకు 8 బిల్లులు ఆపడం మూలంగా ఆర్థికంగా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మదర్ డైరీ పాలక వర్గం పాల బిల్లులను ఆపి రైతులను నెట్టేట్ల ముంచుతున్నదని ఆరోపించారు. రోజు వారీగా పాడి రైతులు కష్టపడి పాలను ఆయా గ్రామాల సెంటర్లలో పాలు పోయడం వల్లనే నేడు మదర్ డైరీ పాలక వర్గం ముఖ్యంగా, ఉన్నతాదికారులు లక్షలకు లక్షలు జీతాలు, అలవెన్స్ లుతీసుకోవడమే కాకుండా లాభాల్లో నడిచిన మదర్ డైరీని గత పాలక వర్గం,ప్రస్తుత పాలకవర్గం, అధికారులు అనేక అక్రమాలకు, అవినీతికి పాల్పడటం వల్లనే నేడు పాడి రైతులకు క్రమం తప్పకుండా పాల బిల్లులను ఇవ్వలేని పరిస్థితికి దిగజారడమే కాకుండా, దశాబ్దాల కాలంగా పోగుబడిన మదర్ డైరీ కి చెందిన కోట్ల రూపాయ ఆస్తులను అమ్మాలనే దుస్తికి చేరుకున్నారని విమర్శించారు. ఇప్ప టికైనా పెండింగ్‌లో ఉన్న 8 పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనా ర్ధన్ కొలనుపాక పాల సొసైటీ చైర్మన్ మామిడాల సోమయ్య ఇక్కుర్తి పాల సొసైటీ చైర్మన్ చిరబోయిన రాజయ్య ఆయా గ్రామాల పాడి రైతులు ఐయ్యన్న యాకయ్య గడ్డం నాగరాజు పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, బర్మ బాబు,రామచంద్రు ఓరుగంటి మైస య్య మామిడాల బాల మల్లేష్ చిరుబోయిన కొమురయ్య, మామిడాల భానుచందర్, మామిడాల మధు, ఊరడి రామచంద్రు, వంగాల మధుసూదన్ రెడ్డి, పెండ్యాల శ్రీను, వెంకటేష్ బత్తుల రాజిరెడ్డి ఓరుగడ్డ మసయ్య,సుక్కల బాలయ్య, మలగ యాదగిరి, మామిడాల మధు,సుంచు రాములు పాల్గొన్నారు. ధర్నా అనంతరం పాల రైతులకు సంబంధించిన ఎనిమిది పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు.